ప్రతీ ఇంటికి తాగునీరు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలి

● జలమండలి అధికారులతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటికి తాగునీరు, డ్రైనేజీ సౌకర్యం కల్పించే దిశగా పనిచేయాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. తన క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో తాగునీరు, డ్రైనేజీ పనులపై సమీక్షించారు.



తాగునీరు, డ్రైనేజీ పనులపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివారు ప్రాంతాల ప్రజలకు రాబోయే మూడు దశాబ్దాల వరకు తాగునీరు, డ్రైనేజీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలన్నారు. ట్రంక్‌లైన్ నిర్మాణ పనులు చేపడుతూ వాటికి డ్రైనేజీ పనులన్నీ అనుసంధానం చేయాలని అధికారులను సూచించారు. ట్రంక్‌లైన్ పనులు చేపట్టడంతో పాటు తాగునీటి పనులు కూడా చేపట్టాలన్నారు. పనులలో అలసత్వం వహించవద్దన్నారు. సమావేశంలో జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, డీజీఎం రాజగోపాల్, మేనేజర్ వాహిణి పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన మార్కెట్ డైరెక్టర్లు

ఓల్డ్‌మలక్‌పేట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్‌గౌడ్, నేలపాటి రామారావులు బుధవారం సచివాలయంలో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మధుయాష్కీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి డైరెక్టర్లుగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించినట్లు వారు తెలిపారు.



మంత్రి తుమ్మలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మార్కెట్ డైరెక్టర్లు



శ్మశానవాటికలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న కార్పొరేటర్లు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సరూర్‌నగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ 3వ డివిజన్‌లోని కోమటికుంట చెరువుకట్ట కింద గల హిందూ శ్మశానవాటికలో చేపట్టనున్న సీసీరోడ్డు, షెడ్ల నిర్మాణ పనులకు బుధవారం స్థానిక కార్పొరేటర్ రామిడి మాధురీవీరకర్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా పనుల కోసం మునిసిపల్ సాధారణ నిధుల నుంచి రూ.25లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి దీపికాశేఖర్‌రెడ్డి, నాయకులు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, రాములమ్మ దర్రెడ్డి, వెంకటరెడ్డి, రామిడి శంకర్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, జంగారెడ్డి, అయ్యోరుబావి కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

సరూర్‌నగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్‌లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న 57వ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి.



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బుధవారం ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మదుసూదన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సత్యానగర్‌కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తపేట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): సత్యానగర్‌కాలనీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన కాలనీలో పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రతినిధులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ కమ్యూనిటీ హాల్‌పై ఉన్న రేకుల షెడ్ పాడైందని మరమ్మతులు చేసేందుకు సంబంధిత అధికారులను సంప్రదిస్తామన్నారు. హరిహర క్షేత్రం పక్కనే ఉన్న వాకింగ్ ట్రాక్ స్థలంలో పెరిగిన మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతర్గత దారిలో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి జలమండలి అధికారులను సంప్రదిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, కార్యదర్శి రమణ, గౌరవాధ్యక్షులు రవికుమార్‌యాదవ్, నరేష్, నాయకులు మంచి రాజేష్, తేట మహేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

కాలనీలో సమస్యలను పరిష్కరిస్తా : రాగుల

వనస్థలిపురం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం వనస్థలిపురం ఫేజ్-1, ఫేజ్-2 నివాసుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొలికెట్ల సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వీరం శ్రీధర్, మిట్ట రామ్మోహన్, శ్రీధర్‌నాయుడు, సాయికిరణ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.




యోగాసనంలో బంగారు పతకం సాధించిన శ్రీదత్త రాధామనోహర్‌ను అభినందిస్తున్న ఇండియన్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ప్రతినిధులు

యోగాసనంలో మనోహర్‌కు బంగారు పతకం

వనస్థలిపురం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): యోగాసనంలో జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని గెలుపొంది రాష్ట్రానికి పేరుప్రఖ్యాతులు తీసుకురావడం హర్షణీయమని ఆడియోగా పరమహంస యోగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆదార్య సిద్దిరాములు, కార్యదర్శి తులసీరామ్ వినోద్‌లు అన్నారు. గురునానక్ యూనివర్సిటీలో నిర్వహించిన జాతీయస్థాయి సీనియర్ బాయ్స్ యోగాసన విభాగంలో వనస్థలిపురానికి చెందిన శ్రీదత్త రాధామనోహర్ బంగారు పతకం, చాంపియన్ ఆఫ్ ద చాంపియన్ అవార్డును గెలుచుకున్నారు. ఈ మేరకు శ్రీదత్త మనోహర్‌కు నిర్వాహకులు బంగారు పతకం, వినోద్‌లు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదార్య సిద్దిరాములు, వినోద్‌లు మాట్లాడుతూ భవిష్యత్‌లో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

విశాలాక్షి సహిత కాశీవిశ్వేశ్వరస్వామి కల్యాణం

మన్సూరాబాద్ దేవాలయంలో మానసిక ప్రశాంతతకు నిలయాలని నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాత్రి విశాలాక్షి సహిత కాశీ విశ్వేశ్వరస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.



కల్యాణంలో కార్పొరేటర్ అరుణాసురేందర్‌యాదవ్ తదితరులు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ చైర్మన్ పోచబోయిన గణేష్‌యాదవ్, షేక్‌రిహానా, బాల మురళీశర్మ, కాలనీవాసులు యాదగిరి, హన్మంతరావు, రమేష్, రవి, మురళీ, అశోక్, రమణమూర్తి, అజయ్ పాల్గొన్నారు.

ప్లాట్లు కొనేవారేలేరు..

● నగర శివారులో నిలిచిపోయిన రియల్ వ్యాపారం
● అమ్మకాలు లేక అయోమయంలో అపార్ట్‌మెంట్ల బిల్డర్లు

హయత్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): నగర శివారు ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలుగా మారింది. ప్లాట్లు అమ్మేవారున్నా కొనేవారు లేకపోవడంతో రియల్ వ్యాపారం పూర్తిగా పడిపోయింది. దీంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు లేక వెలవెలబోతున్నాయి. పనులు లేక అధికారులు ఖాళీగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందు నుంచే వ్యాపారం పడి పోయింది. ఎన్నికలు పూర్తైన తర్వాత పుంజుకుంటుందనే ఆశతో ఉన్న వ్యాపారులకు నిరాశే ఎదురవుతుంది. దాదాపు సంవత్సరం అయినా వ్యాపారం రోజు రోజుకు పడిపోతుండడంతో ఏమి చేయాలో తెలియక ఆందోళన పడుతున్నారు. అపార్ట్‌మెంట్‌ల నిర్మించిన బిల్డర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నిర్మించిన అపార్ట్‌మెంట్‌లలోని ఫ్లాట్లు కొనుగోళ్లు లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొందరు బిల్డర్లు మాట్లాడుతూ అపార్ట్‌మెంట్‌ నిర్మాణానికి హెచ్ఎండీఏ, రేరాకు పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేసి మరీ అనుమతులు పొందాం. తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరుగుతున్నాయే తప్ప అమ్మకాలు జరగడం లేదని అంటున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే ఏమి చేసేది మదనపడుతున్నారు. శివారులో అనేక అపార్ట్‌మెంట్‌లలో ఫ్లాట్లు ఖాళీగా ఉన్నాయి. అధిక ధరలను వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేసి అపార్ట్‌మెంట్ నిర్మించారు. ఇప్పుడు తక్కువ ధరలకు ప్లాట్లు అమ్మలేక, అప్పుగా తెచ్చిన డబ్బుకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ ఈస్టు శివారులోని ఎల్బీనగర్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్,



హయత్‌నగర్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

వనస్థలిపురం, చంపాపేట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భారీగా రిజిస్ట్రేషన్‌ల సంఖ్య తగ్గింది. ఉదాహరణకు హయత్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2023 జనవరి 1 నుంచి 31 డిసెంబర్ వరకు 7,550 డాక్యూమెంట్‌లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. 2024 జనవరి 1 నుంచి 18 నవంబర్ వరకు 5,703 డాక్యూమెంట్‌లు మాత్రమే రిజిస్ట్రేషన్‌లు అయ్యాయి. ఈ డిసెంబర్ చివరి వరకు సుమారు మరో 700 వరకు రిజిస్ట్రేషన్లు అయ్యే అవకాశం ఉంది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం దాదాపు 1500 నుంచి 2 వేల డాక్యూమెంట్‌లు తక్కువగా రిజిస్ట్రేషన్ అయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ ద్వారా రావాల్సిన ఆదాయం కూడా భారీగా తగ్గింది. అయినా ప్రభుత్వం రియల్ వ్యాపారం గురించి పట్టించుకోకపోవడం, వ్యాపారులకు బరోసా కల్పించేందుకు కృషి చేయకపోవడంతో రియల్ వ్యాపారం మరింత చతికిలపడింది.

మూతపడిన రియల్ ఎస్టేట్ కార్యాలయాలు..?

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్, కొహెడా, పసుమాముల, తుర్కయాంజాల్, మునగనూర్, బ్రాహ్మణపల్లి, తారామతి

అవసరానికి అమ్ముకోలేకపోతున్నాం

భవిష్యత్తు అవసరాల కోసం కొనిపెట్టుకున్న ప్లాట్లు అవసరానికి అమ్మలేకపోతున్నాం. దర తగ్గించినా కొనడానికి ఎవరు ముందుకు రావడం లేదు. పెట్టుబడి దారులు మాత్రం మరింత తక్కువ ధరకు అడుగుతున్నారు. వేసేది లేక అమ్మాల్సిన పరిస్థితి వస్తుంది. వ్యాపారం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పటికే చాలామంది వ్యాపారులు నిరుద్యోగులుగా మారారు. శివారులో పరిస్థితి దారుణంగా మారింది. రియల్ వ్యాపారులకు ప్రభుత్వం బరోసా కల్పించాలి.



\- ఎర్రబోలే రవియాదవ్, కవాడ్‌పల్లి, అబ్దుల్లాపూర్‌మెట్

కనిపించని ఆర్ఆర్ఆర్ ఎఫెక్టు

హైదరాబాద్ చుట్టు ఏర్పాటు చేస్తున్న ఆర్ఆర్ఆర్ ఎఫెక్టు ఏమాత్రం రియల్ వ్యాపారం పైన చూపడం లేదు. ఆర్ఆర్ఆర్ ఏర్పాటుతో రియల్ వ్యాపారం ఊపు అందుకుంటుందని వ్యాపారులు అందరు బావించారు. నగరం నుంచి మరో 50కిలోమీటర్ల దూరం వరకు రియల్ వ్యాపారం సాగుతుందని బావించారు. అయినా పరిస్థితి అంత ఆశాజనకంగా లేకపోవడంతో వ్యాపారులు నిట్టూర్పారు. హైడ్రా కూల్చివేతల రియల్ వ్యాపారాన్ని దిగజార్చాయని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. కొనుగోలుదారులు వారు చెరువు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, కాలువలు, ప్రభుత్వ స్థలాలు, వక్ఫ్ బోర్డు, భూదాన, అసైండ్ భూముల గురించి యక్ష ప్రశ్నలు వేస్తున్నారని పలువురు తెలిపారు. అయినా కొనుగోలుదారులు ముందుకురావడం లేదని అంటున్నారు.

పేట్, కవాడ్‌పల్లి, గౌరెల్లి, బాటసింగారం, కొత్తగూడెం లాంటి ప్రాంతాల్లో ఉన్న రియల్ ఎస్టేట్ ఆఫీసులు చాలా వరకు మూత పడ్డాయి. ప్లాట్లు, అమ్మడం, కొనడం లేకపోవడం చేతిలో డబ్బులు లేక అద్దెలు చెల్లించక మూతపడ్డాయి. వ్యాపారం పుంజుకున్న తర్వాత మళ్లీ ఆఫీసు తెరుద్దాం అని సర్దుకుని మూసివేసుకుంటున్నారు.

మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన చైర్మన్, డైరెక్టర్లు

ఓల్డ్‌మలక్‌పేట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మార్కెట్‌లో మౌలిక సదుపాయాల్లపై దృష్టిసారించింది. అందులో భాగంగా బుధవారం మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను చైర్‌పర్సన్ చెకోలేకర్ లక్ష్మి, వైస్‌చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్ల బృందం సందర్శించింది. మార్కెట్‌కు వస్తున్న ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న విధానం గురించి సంబంధిత మార్కెట్ అధికారి సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ దామోదర్‌ను అడిగి తెలుసుకున్నారు. చైర్మన్, డైరెక్టర్లు మార్కెట్ మొత్తం కలియతిరిగి నెలకొన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్కెట్ ట్రేడర్లు, హోల్‌సేల్, రిటేల్ వ్యాపారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కిరాణాషాపుల ముందు రోడ్డు ఆక్రమించి వస్తువులు పెట్టొద్దని వ్యాపారులను సూచించారు. మార్కెట్‌లో అటో స్టాండు తీసివేయాలని అనుమతులు లేకుండా నడుపుతున్న బాలాజీ దాబాకు నోటీసులిచ్చి వారంరోజుల్లో ఖాళీ చేయించాలని మార్కెట్ అధికారులకు సూచించారు. అనంతరం చైర్‌పర్సన్ లక్ష్మి మాట్లాడుతూ మార్కెట్‌లో ప్రధానంగా డ్రైనేజీ, రోడ్లు, ట్రాఫిక్ సమస్య ఉన్నట్లు గుర్తించామని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి త్వరలోనే మార్కెట్‌లో నెలకొన్న



వ్యవసాయ మార్కెట్‌ను సందర్శిస్తున్న చైర్మన్, డైరెక్టర్ల బృందం

సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులు విశ్రాంతి తీసుకునేందుకు పెద్ద నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. మార్కెట్‌ను సందర్శించిన వారిలో డైరెక్టర్లు మహ్మద్ షకీల్, పాశం అశోక్‌గౌడ్, మత్త సుల్తానా, నేలపాటి రామారావు, ఎన్‌ఎ ప్రత్యూష, ఎం కృష్ణ, జగదీష్, పన్నాల రాజేందర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

అక్రమ నిర్మాణంపై కాలనీవాసుల ఆందోళన

చంపాపేట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు కొనసాగుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం



నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనం ఎదుట ఆందోళన చేస్తున్న కాలనీ ప్రతినిధులు

చేస్తున్నారు. డివిజన్‌లోని బాగ్యనగర్‌కాలనీ ఫేజ్-1 హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని ప్లాట్ నెం.74లో నిబంధనలకు విరుద్ధంగా జీ ప్లస్ 4 గృహనిర్మాణం చేపట్టడంపై కాలనీ ప్రతినిధులు భవనం ముందు బుధవారం ఆందోళన చేపట్టారు. భవన యజమాని జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ నుంచి జీప్లస్ 2కు నిర్మాణ అనుమతులు పొంది జీప్లస్ 4 నిర్మిస్తున్నట్లు, భవనంకు సెట్‌బ్యాక్, పార్కింగ్ సదుపాయం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఏసీపీలకు గత నెల 26న కాలనీ అసోసియేషన్ తరఫున నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. భవన యజమానికి నోటీసు ఇచ్చి చర్యలు తీసుకోవడం మరిచిపోయారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు భవన నిర్మాణాన్ని అనుమతుల మేరకే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి మంతెన మహేష్, ఉపాధ్యక్షుడు వై.నవీన్‌కుమార్, కోశాధికారి గోపాల్‌రావు, నరేంద్రబాబు పాల్గొన్నారు.

నష్టాల నుంచి లాభాల బాటలోకి ఆర్టీసీ : ఆర్ఎం వరప్రసాద్

చాదర్‌ఘాట్ : ఆర్టీసీ సిటీ రీజియన్ స్థాయిలో దిల్‌సుఖ్‌నగర్ డిపోలో ఉత్తమ మెరుగైన సేవలందించిన సిబ్బందికి ప్రగతిచక్ర అవార్డులతో సత్కరిస్తున్నట్లు హైదరాబాద్ రీజియన్ రీజినల్ మేనేజర్ వరప్రసాద్ అన్నారు. బుధవారం ఆర్టీసీ దిల్‌సుఖ్‌నగర్ డిపోలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ రీజియన్ స్థాయిలో జూలై, ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన 28మంది డ్రైవర్లు, కండక్టర్లకు, దిల్‌సుఖ్‌నగర్ డిపోలో అక్టోబరు మాసంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 11మందికి ప్రగతి చక్ర అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా



ప్రగతిచక్ర అవార్డులను అందుకుంటున్న డ్రైవర్లు, కండక్టర్లతో సిటీ ఆర్ఎంవరప్రసాద్, డీఎం సమత

ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సిటీ రీజియన్ పరిధిలో ఉన్న అన్ని డిపోలు నష్టాల నుంచి లాభాల బాటలో పయనిస్తున్నాయని అన్నారు. అందుకు డిపోలో పని చేసే ప్రతి కార్మికుడు చేస్తున్న మెరుగైన పనితనమే ఇందుకు నిదర్శనమన్నారు. ఉద్యోగుల సంక్షేమం విషయంలో ఆర్టీసీ యాజమాన్యం అన్ని రకాల చర్యలు చేపడుతుందని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిటీ రీజియన్ డిప్యూటీ ఆర్ఎం(ఆపరేషన్స్) ఎన్.సుచరిత, డిప్యూటీ ఆర్ఎం(మెకానికల్) జి.జగన్, సీఐఆర్ఎం కె.బాబూనాయక్, రీజియన్‌లోని 14 డిపోల డీఎంలు, ఎంఎఫ్ వెంకటేశం, సీఐ ఎం.వెంకన్న పాల్గొన్నారు.

తాగునీటి, సివరేజ్ పనులకు రూ.6కోట్లతో ప్రతిపాదనలు

● జలమండలి అధికారులతో ఎమ్మెల్యే బలాల సమీక్ష

చాదర్‌ఘాట్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో తాగునీటి, సివరేజ్ సమస్యల పరిష్కారం కోసం జలమండలికి రూ.6కోట్లతో ప్రతిపాదనలు చేసినట్లు ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు.



సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బలాల

ఇందులో ప్రస్తుతానికి రూ.కోటిన్నర నిధులు మంజూరయ్యాయని ఆయన వివరించారు. బుధవారం ఆయన జలమండలి మలక్‌పేట డివిజన్ జీఎం శ్యాంసుందర్, డీజీఎం విజయరావు, సెక్షన్ మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంజూరైన రూ.కోటిన్నర నిధుల్లో ఆస్మాన్‌గఢ్ సెక్షన్‌కు రూ.90లక్షలు, మలక్‌పేట సెక్షన్‌కు రూ.60లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వీటి ద్వారా పాత తాగునీటి, మురుగునీటి పైప్‌లైన్ స్థానంలో కొత్త పైప్‌లైన్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి ఇంకా అవసరమైన తాగునీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ పనులను డిసెంబరు నెలాఖరు వరకు పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం మురుగు తొలగింపు డీ సిల్టింగ్ పనులు కొనసాగుతున్నందున అవసరమైతే ఆ ప్రాంతంలో కూడా సివరేజ్ లీకేజీ జరగకుండా చూడాలని ఎమ్మెల్యే తెలిపారు.

క్రీడాకారులు మునిసిపల్ ఆట స్థలాన్ని వినియోగించుకోవాలి

● బడంగ్‌పేట్ మేయర్ పారిజాతారెడ్డి సూచన

సరూర్‌నగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్‌తో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు తమ ప్రాక్టీస్ కోసం ఇక్కడి మునిసిపల్ ప్లే గ్రౌండ్‌ను వినియోగించుకోవాలని మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, జాగింగ్ లాంటివి చేసుకోవాలని, మిగతా సమయంలో ఆటల కోసం ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు. బుధవారం కమిషనర్ సరస్వతి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్‌తో కలిసి ఆమె మునిసిపల్ గ్రౌండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ మొత్తం కలియతిరిగి అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో మాట్లాడారు. గ్రౌండ్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకు



గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత, కమిషనర్ సరస్వతి

న్నారు. కార్యక్రమంలో మునిసిపల్ డీఈఈ నర్సింహారావు, ఏఈఈ వినీలగౌడ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వి.యాదగిరి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, సంతోషిశ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

వనస్థలిపురం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఏబీవీపీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్‌స్కాలర్‌షిప్‌లపై ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరి నశించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సాదెడి వంశీధర్‌రెడ్డి అధ్యక్షతన వనస్థలిపురం డివిజన్ చింతలకుంటలోని చౌరస్తా వద్ద కళ్లకు గంతలు



కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, వంశీధర్‌రెడ్డి

కోసం ఏ విధమైన ఇబ్బందులు పడుతున్నారో ఆలోచించాలన్నారు. ప్రైవేట్ బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు కూడా సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవనాల అద్దెలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దసరా తర్వాత డిగ్రీ కళాశాలలు నాలుగు రోజుల నిరవధిక బంద్ చేస్తే వారంలో ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయకపోవడం మూలంగా ఇబ్బంది పడుతున్నారు. దీంతో నేటి నుంచి మళ్లీ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు బంద్ నిర్వహిస్తామని ప్రకటించడంతో దీని ప్రభావం విద్యార్థుల భవిష్యత్‌పై పడుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలని, లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్‌గౌడ్, భాక్యా వినోద్, సహాయ కార్యదర్శి చింత వెంకటేష్, హయత్‌నగర్ నగర నాయకులు మణికంఠ, ఓంకార్, భానుప్రకాశ్, శివ, శ్రావణి, పార్వతి, లలిత, చందు, నవీన్ పాల్గొన్నారు.

కట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయని మూలంగా విద్యార్థులు సర్టిఫికెట్ల



గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీరేశం తదితరులు

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చాదర్‌ఘాట్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరేందుకు మహనీయుల అడుగుజాడల్లో నడవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం అజంపురలోని నింబోలిఅడ్డ ఎస్సీ సంక్షేమ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారా బహుజన జాతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని స్వయంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రంథాలయం ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపిన సోషలిస్ట్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నక్క వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి బర్ల నర్సింహ కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

వాట్సాప్ గ్రూప్‌లో నకిలీ వస్త్ర వ్యాపారి మోసం

● ఎల్బీనగర్ పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

కొత్తపేట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): వస్త్రాలు కొనుగోలు చేసే వ్యాపారిని గుర్తు తెలియని నకిలీ విక్రేత మోసం చేసిన సంఘటన ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. కామినేని చౌరస్తా సమీపంలో గల ఆర్టీసీ కాలనీలో ఉండే చైరాం వెంకటేశ్ వస్త్ర వ్యాపారి. ఆయన తరచూ ముంబయి తదితర నగరాలకు వెళ్లి వస్త్రాలు కొనుగోలు చేసి ఎల్బీనగర్‌లో విక్రయించడానికి తీసుకువస్తుంటారు. వాట్సాప్ గ్రూపుల్లోనూ వస్త్రాలు కొనుగోలు చేసేందుకు ఇటీవల వస్తున్న సమాచారం చూసి, ఒక వాట్సాప్ గ్రూపును సంప్రదించారు. ఈనెల 9న ఆయన సదరు గ్రూపులో వస్త్రాల కొనుగోలుకు ఆర్డర్ చేశారు. ఆ గ్రూపులో లభ్యమైన వివరాల ప్రకారం.. ఎనిమిది చీరలు కొన్న వస్త్రాలు పంపించాలని రూ.5,500 ఫోన్‌పే ద్వారా పంపారు. ఆ తర్వాత విక్రేత సూచించిన విధంగా ఈనెల 13, 14 తేదీల వరకు రూ.94,636లు ఫోన్‌పే ద్వారా పంపించారు. ఆ తర్వాత సదరు వస్త్ర విక్రేత పంపిన సరుకు బిల్టీ(పార్సిల్ బుకింగ్ నెం. నర్సరిన కాదని, డ్రైవర్ నెం., ట్రాన్స్‌పోర్టు రసీదు నకిలీవని గుర్తించిన వస్త్ర వ్యాపారి వెంకటేశ్ గ్రూపులో సంప్రదించారు. మరింత డబ్బు పంపాలని వారు డిమాండు చేయడంతో తన వస్త్రాల డబ్బు ఇవ్వాలని కోరారు. ఇలా మొత్తం రూ.94,636లు పంపించాక తాను మోసపోయానని గ్రహించి, బుధవారం ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రజలకు ఏం చేశారని విజయోత్సవ సభలు?

● బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ

ఎల్బీనగర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలకులు ఈ 11 నెలల్లో ఏమి చేశారని విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పాలకులను ప్రశ్నించారు. బుధవారం ఆర్కేపురంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను హామీలతో నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి పెయిలూర్ ప్రభుత్వమన్నారు. దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సవాల్ విసిరారు. అబద్ధాలు చెబుతు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన ఆరోపించారు. విజయోత్సవ సభలు ప్రజాధనం కొల్లగొట్టడానికే పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతు అక్రమ కేసులు బనాయిస్తున్నందుకా ? లేక పింఛన్లు పెంచుతామని చెప్పి మాట తప్పినందుకా? రైతు రుణమాఫీ ఎగ్గొట్టినందుకు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ పాలనను చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కేసీఆర్‌ను తిట్టడమే ప్రభుత్వాన్ని నడపడమన్నట్లు రేవంత్‌రెడ్డి బావిస్తున్నారన్నారు. ఇతరులను తిట్టడం



మాట్లాడుతున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ

మాని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపై దృష్టి సారించాలని ఆయన హితవుపలికారు. సమావేశంలో బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, ఉద్యమకారుల కమిటీ ప్రెసిడెంట్ న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొదుగు శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, మంత్రి రమేందర్‌రావు, వెంకటేష్‌గౌడ్, కందర్ల శేఖర్, జగన్, రమేష్ కురుమ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి రాజు : 99854 02786